మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 23.3.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 268 ‖ వెల (Price) రూ.6.50


త్రయోదశి

సూర్యోదయం: 6-18, సూర్యాస్తమయం: 6-28. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి ఉదయం 7-17 వరకు, తదుపరి చతుర్దశి. నక్షత్రం: పూర్వఫల్గుణి పూర్తి. వర్జ్యం: పగలు 1-30 నుంచి పగలు 3-19 వరకు. రాహుకాలం: ఉదయం 9-20 నుంచి ఉదయం 10-51 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-18 నుంచి ఉదయం 7-07 వరకు. అమృతకాలం: రాత్రి 12-20 నుంచి రాత్రి 2-08 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## రసాతలానికి రూపాయి



- ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ
- ఒక్కరోజే 48 పైసలు పతనం
- డాలర్‌తో పోల్చితే 83.61కి మారకం విలువ

› 14

## అమెరికాలో జర భద్రం



- స్థానిక చట్టాలను గౌరవించడం చాలా ముఖ్యం
- విపత్తులు తెచ్చే పరిస్థితులకు దూరంగా ఉండండి
- భారత విద్యార్థులకు ఇంద్రానూయి సూచనలు

› 9

# మోదీ ఇంటి ముట్టడి!

## 26న ప్రధాని నివాసం వద్ద ఆందోళనకు ఆప్ పిలుపు

- కేజ్రీవాల్ అరెస్టుపై దేశవ్యాప్తంగా నిరసన
- ఢిల్లీలో ఇద్దరు ఆప్ మంత్రుల అరెస్టు
- పోలీసుల అదుపులో అతిశి, సౌరభ్ భరద్వాజ్
- 28 వరకు ఈడీ కస్టడీకి సీఎం కేజ్రీవాల్
- 7 రోజులపాటు రౌస్‌అవెన్యూ కోర్టు అనుమతి
- మద్యం పాలసీ ప్రధాన కుట్రదారు ఆయనే: ఈడీ
- ఆధారాలు లేని ఆరోపణలన్న కేజ్రీవాల్ లాయర్లు
- జైల్లో ఉన్నా సేవ కొనసాగిస్తానన్న ఆప్ అధినేత
- సీఎంగా తొలగించాలి: ఢిల్లీ హైకోర్టులో పిటిషన్
- బీజేపీకి ప్రజలే బుద్ధి చెప్తారు: మమతా బెనర్జీ

న్యూఢిల్లీ, మార్చి 22: ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఆప్ నేతలు, కార్యకర్తలు ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. కేంద్రంలోని అధికార బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢిల్లీలోని ఐటీవో జంక్షన్ వద్ద ఆందోళనకు దిగిన ఆప్ మంత్రులు అతిశీ, సౌరవ్ భరద్వాజ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పంజాబ్ విద్యా శాఖ మంత్రి హర్జోత్ సింగ్ బైన్స్‌ను కూడా అదుపులోకి తీసుకొన్నారు. మరోవైపు కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా ఈ నెల 26న ప్రధాని మోదీ నివాసం ముట్టడికి › 9వ పేజీలో



సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఢిల్లీలో ఆప్ చేపట్టిన ఆందోళనలో ఆ రాష్ట్ర మంత్రి అతిశిపై పోలీసుల దౌర్జన్యం

### మోదీది అధికార అహంకారం — సునీతా కేజ్రీవాల్



### జైల్లో ఉన్నా దేశసేవకే అంకితం — అరవింద్ కేజ్రీవాల్

మోదీది అధికార అహంకారమని అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీత అన్నారు. భర్త అరెస్టుపై ఆమె స్పందించారు. మూడుసార్లు ఢిల్లీ సీఎంగా ఎన్నికైన కేజ్రీవాల్‌ను అరెస్టు చేయించారని, ఇది ఢిల్లీ ప్రజలను మోసం చేయడమేనని పేర్కొన్నారు. 'మీ సీఎం జైల్లో ఉన్నా, బయట ఉన్నా మీ కోసం నిలబడుతారు. ఆయన తన జీవితాన్ని దేశానికి అంకితం చేశారు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

'ఈ దేశానికి సేవ చేయడానికే నా జీవితాన్ని అంకితం చేశా. జైల్లో ఉన్నా.. బయట ఉన్నా నా సేవను కొనసాగిస్తా' అని ఢిల్లీ ముఖ్యమంత్రి, అరవింద్ కేజ్రీవాల్ స్పష్టంచేశారు. ఢిల్లీలో శుక్రవారం రౌస్‌ఎవెన్యూ కోర్టు బయట మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎం పదవికి తాను రాజీనామా చేయబోనని, జైలు నుంచే పాలన సాగిస్తానని తేల్చిచెప్పారు.

# ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు


## కేజ్రీవాల్ అరెస్టు రాజకీయ ప్రేరేపితం

### బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు



హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు అని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కే చంద్రశేఖర్ రావు అన్నారు. కేంద్రంలోని అధికార బీజేపీ.. ప్రతిపక్షాలను నామరూపాలు లేకుండా చేయాలని చూస్తున్నదని ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇటీవల జరిగిన జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు ఘటనలు దీన్ని రుజువు చేస్తున్నాయని తెలిపారు. ఈడీ, సీబీఐ, ఐటీ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం పావులుగా వాడుకుంటున్నదని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న బీజేపీ ప్రభుత్వ చర్యలను భారత రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తున్నదని వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్టు రాజకీయ ప్రేరేపిత అరెస్టు అని తెలిపారు. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఈ కోర్టు చరిత్ర సువర్ణాక్షరాలతో రాయబడదేమో!



- ఈడీ సుప్రీంకోర్టుకు చెప్పిన మాటకే దిక్కులేదు
- ఆగస్టులోనే ఆధారాలు లభించాయంటుంది..
- సెప్టెంబర్‌లో నిందితురాలు కాదని, ఇప్పుడు మాట మార్చడమేమిటి?
- కవిత కేసులో సిబల్ వాదన
- బెయిల్‌పై ట్రయల్‌కోర్టులోనే తేల్చుకోండి: ధర్మాసనం

**ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ ఆవేదన**

**మద్యం కేసులో సుప్రీం విచారణపై ఆక్రోశం**

ఢిల్లీ, మార్చి 22: మద్యం పాలసీ కేసులో ఈడీ అరెస్టు చేసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సుప్రీంకోర్టు సూచించింది. బెయిల్ కోసం కవిత దరఖాస్తు చేసి ఉంటే.. దానిపై సత్వరమే నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తన అరెస్టును రద్దు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈడీకి నోటీసులు జారీచేసింది. బెయిల్ కోసం కవితను ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సుప్రీంకోర్టు సూచించడంపై ఆమె తరఫున వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తీవ్ర అసంతృప్తి › 2వ పేజీలో

## బీజేపీ బీ-టీమ్ రేవంత్

- ఆయన కాంగ్రెస్ మనిషి కాదు.. బీజేపీ, మోదీ మనిషి
- ఢిల్లీ మద్యం కేసుపై బీజేపీ తరఫున సీఎం వకాల్తా
- పాలసీపై మేం చెప్పిందే ఖర్గే, రాహుల్ చెప్పారు: హరీశ్

› 2

## ప్రజాస్వామ్యం అపహాస్యం

- రాజకీయ ప్రత్యర్థులందరినీ బీజేపీ అరెస్టు చేస్తున్నది
- అవినీతిపరుల నుంచి బాండ్ల రూపంలో డబ్బు
- మరిన్ని దారుణమైన పరిస్థితులను చూడబోతున్నాం
- కేజ్రీవాల్ అరెస్టుపై రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్

› 2

## బెంగాల్ మంత్రి నివాసంలో ఈడీ సోదాలు

- మరో తృణమూల్ నేత ఇంట్లో ఐటీ అధికారుల తనిఖీలు
- ప్రతిపక్ష పార్టీల నేతలే టార్గెట్‌గా కేంద్ర దర్యాప్తు ఏజెన్సీల దాడులు!

› 9



## మే 7 నుంచి ఎప్‌సెట్

- జూన్ 5, 6న ఐసెట్
- లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రవేశ పరీక్షల తేదీల్లో మార్పులు
- పాత షెడ్యూల్‌కు రెండు రోజులు ముందుగానే నిర్వహణ
- ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి వెల్లడి

› 8



## ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు వ్యాక్సిన్

అభివృద్ధి చేస్తున్న బ్రిటన్ శాస్త్రవేత్తలు › 9











పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డిపై అనర్హత వేటు వేయాలని శాసనసమండలి చైర్మన్ గుత్తాను కోరుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెస్ ప్రభాకర్, యాదవరెడ్డి తదితరులు

# ఆ ఇద్దరిపై వేటు వేయండి

## పార్టీ ఫిరాయించిన పట్నం, కూచుకుళ్లపై చర్యలు తీసుకోవాలని మండలి చైర్మన్‌కు బీఆర్‌ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్సీలు పట్నం మహేందర్‌రెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డిపై అనర్హత వేటువేయాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి బీఆర్‌ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెస్ ప్రభాకర్, యాదవరెడ్డి శుక్రవారం గుత్తా ఇంటికి వెళ్లి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. స్థానిక సంస్థల కోటాలో బీఆర్‌ఎస్ తరఫున గెలిచిన పట్నం మహేందర్ రెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారని, ఇది ప్రజాప్రాతినిధ్య చట్టానికి విరుద్ధమని, వారిపై అనర్హత వేటు వేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను చైర్మన్‌కు సమర్పించారు. వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. గుత్తాను కలిసిన వారిలో టీఆర్‌ఎస్ ఎల్పీ కార్యాలయ కార్యదర్శి ఎం రమేశ్ రెడ్డి, రాఘవ ఉన్నారు.

## ఆరుగురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

పెండింగ్‌లో మరో 4 ఎలక్షన్ పిటిషన్లు

› 10

# ఏసీబీ వలలో సీతక్క దోస్త్!

## రూ.19,200 లంచం తీసుకుంటూ పట్టుబడిన తస్లీమా

### మానుకోట సబ్‌రిజిస్ట్రార్‌తో పాటు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి కూడా

మహబూబాబాద్ రూరల్, మార్చి 22 : లంచం తీసుకుంటూ మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ శుక్రవారం ఏసీబీ అధికారులకు చిక్కారు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గుండగాని హరీశ్ తన 128 గజాల స్థలానికి రిజిస్ట్రేషన్ కోసం ఈనెల మొదటి వారంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్‌ను సంప్రదించాడు. ఆమె సూచన › 8వ పేజీలో

- సీతక్కతో సన్నిహితంగా..



రాష్ట్ర మంత్రి సీతక్కతో మహబూబాబాద్ సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా గతంలో దిగిన ఫొటో.. ఏసీబీకి తస్లీమా పట్టుబడిన నేపథ్యంలో దీంతోపాటు మరికొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



- బయటి నుంచి వచ్చినవాళ్లకు టికెట్లు ఎలా ఇస్తారు?
- కాంగ్రెస్‌లో పోటీకి అభ్యర్థులు లేరని ఒప్పుకున్నట్టే కదా?
- ఇదేనా కార్యకర్తలను కడుపులో పెట్టుకోవడం?

# కాంగ్రెస్‌ను నమ్ముకున్నోళ్లకు అన్యాయం

- ఖర్గేకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ
- పరోక్షంగా సీఎం రేవంత్‌రెడ్డిపై ఘాటు విమర్శలు
- నిరంజన్ లేఖను తప్పుబట్టిన మహేశ్‌కుమార్‌గౌడ్
- హస్తం పార్టీలో ఒక్కసారిగా గుప్పుమన్న విభేదాలు

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీలో ఎంపీ టికెట్ల ఖరారు అగ్గి రాజేస్తున్నది. పార్టీలో ఉన్నవాళ్లను పక్కనబెట్టి బయటి నుంచి వచ్చిన వారికి టికెట్లు ఎలా ఇస్తారని పార్టీ సీనియర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నేరుగా పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేకు లేఖ రాసి తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఖర్గేకు సీనియర్ నేత, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ రాయటం ఆ పార్టీలో ప్రకంపనలు సృష్టించింది. నిరంజన్ లేఖ రాయటాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఖండించడం అగ్నికి ఆజ్యం పోసినట్టుగా తయారైంది. దీంతో పార్టీలో విభేదాలు ఒక్కసారిగా గుప్పుమన్నాయి. అసలేం జరిగిందంటే.. కాంగ్రెస్ పార్టీ రెండో జాబితాలో ఐదుగురి పేర్లు ప్రకటించగా, అందులో నలుగురు ఇటీవల › 2వ పేజీలో

- పంట కోసం పాట్లు.. ట్యాంకర్‌తో ఫీట్లు




పదేండ్లలో సాఫీగా సాగిన సాగు.. ఇప్పుడు నీటితడి కోసం తండ్లాడుతున్నది. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన యువరైతు బర్ల కనకప్ప ఇప్పుడు పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. తనకున్న రెండెకరాలకు తోడు మరో రెండెకరాలను కౌలుకు తీసుకుని వరి వేశాడు కనకప్ప. నెల రోజుల్లో పంట చేతికి వస్తుందనుకుంటున్న దశలో పొలానికి నీళ్లు అందడంలేదు. దీంతో ట్యాంకర్ ద్వారా నీళ్లు తెచ్చి పొలం తుడుపుతూ పంటను కాపాడే ప్రయత్నం చేస్తున్నాడు.

# ఏది జలం.. ఎవరు నిజం?

## ఇంతకీ సాగర్‌లో నీళ్లు ఉన్నట్టా.. లేనట్టా?

- తాగునీటికి ఢోకా లేదంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఇప్పటికే కోటాకు మించి వాడారంటున్న కేఆర్‌ఎంబీ
- అదనంగా తీసుకున్న 4.7 టీఎంసీలు ఏమాయె?
- చెరువులు నింపలేదు.. ఎక్కడ వాడారో తెలియదు
- మరోవైపు తాగునీటికి తండ్లాడుతున్న ప్రజలు
- షెడ్యూల్ అంటూ లేకపోవడమే ఈ స్థితికి కారణం
- నిర్వహణ లోపంతోనే కృష్ణాబేసిన్‌లో నీటి కటకట
- ఇప్పటికీ అందుబాటులో 10 టీఎంసీల నీళ్లు
- ఆ నీటి నిల్వపై దృష్టిసారించని తెలంగాణ సర్కారు

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): 'రాష్ట్రంలోని రిజర్వాయర్లలో సరిపడా నీళ్లు ఉన్నాయి. ప్రస్తుత వేసవికాలంలో తాగునీటి అవసరాలకు ఏవిధమైన ఇబ్బందులు లేవు' ఇది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇటీవల చెప్పిన మాట. మరోవైపు శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లో సరిపడా నీళ్లు లేవని, తెలంగాణ ఇప్పటికే కోటాకు మించి నీళ్లను వాడుకున్నదని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) పేర్కొన్నది. రాష్ట్ర సర్కారు, కేఆర్‌ఎంబీ వాదనలు పరస్పర విరుద్ధంగా ఉండగా › 10వ పేజీలో





# మరో ఇద్దరికి బీఆర్‌ఎస్ టికెట్లు

- నాగర్‌కర్నూల్ నుంచి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్
- మెదక్ అభ్యర్థిగా వెంకట్రామ్‌రెడ్డి
- మాజీ సివిల్ సర్వెంట్స్‌ను బరిలో నిలిపిన కేసీఆర్

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): మరో రెండు లోక్‌సభ స్థానాలకు బీఆర్‌ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా మాజీ ఐపీఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ అభ్యర్థిగా మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పీ వెంకట్రామ్‌రెడ్డి పేర్లను పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావు శుక్రవారం ప్రకటించారు. దీంతో బీఆర్‌ఎస్ ఇప్పటివరకు ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య 13కు చేరింది. మరో నాలుగు › 2వ పేజీలో